హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రి హరీశ్ రావును ఆయన నివాసంలో కలిసిన మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి

జిన్నారం మార్చి 7 : జిన్నారం మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును నగరంలోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు బాల్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించి సంస్థగతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి మండలాల్లో తాజా పరిస్థితులపై మాజీ మంత్రికి నాయకులు వివరించారు. కార్యక్రమంలో పార్టీ జిన్నారం మండలాధ్యక్షుడు రాజేశ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలి

జహీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు

జహీరాబాద్, మార్చి 7 : కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలకు పెంచేలా ప్రభుత్వా లు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో ని ఆర్డీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు ధర్నా నిర్వహించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కా ర్యక్రమంలో సీఐటీయూ నాయకులు మల్ల ప్ప, ఖలీల్, కృష్ణ, గుండప్ప, యశోద, శ్యామ ల తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజూ సజావుగా ఇంటర్ పరీక్షలు

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 7 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో భాగంగా శుక్రవారం మూడో రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల భాషకు సంబంధించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 97.19 హాజరు శాతం నమోదైంది. జిల్లాలో ఏర్పాటు చేసిన 54 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 18,071 మంది విద్యార్థులకు 18,594 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 523 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇందులో జనరల్ కేటగిరీకి సంబంధించి మొత్తం 16,949 మంది విద్యార్థులకు 16,530 మంది హాజరయ్యారు. 419 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కేటగిరీలో 1645 మందికి 1541 మంది హాజరయ్యారు. 104 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో ఎక్కడ కూడా మాల్‌ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్ తెలిపారు. ఇదిలా ఉండగా, మొత్తం 34 బృందాలు ఆయా పరీక్షా కేంద్రాలను సందర్శించాయి.

విగ్రహప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, మార్చి7 : హత్నూర మండలం నాగారంలో జరుగుతున్న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర లేబర్ వెల్ఫేర్‌బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, నాయకులు ఆగమయ్య, ప్రభాకర్, ఎల్చాల మధు, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

హత్నూర, మార్చి 7 : బైక్ అదుపుతప్పి యువకుడు మృతిచెందిన సంఘటన హత్నూర మండలం మల్కాపూర్ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర గ్రామానికి చెందిన చాకలి శివకుమార్ (24) పటాన్‌చెరు సమీపంలోని ఓప్రైవేటు పాఠశాలలో బస్‌డ్రైవర్. రోజువారిమాదిరిగా పాఠశాల విద్యార్థులను వదిలి తన ద్విచక్రవాహనంపై వస్తుండగా మల్కాపూర్ శివారులోకి చేరుకోగానే బైక్‌అదుతప్పి కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించగా మార్గమధ్యలో మృతిచెందాడు. శుక్రవారం మృతుడితల్లి యాదమ్మ ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యనందించాలి

వివిధ వస్తువులను అందజేస్తున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీశ్

రాయికోడ్,మార్చి7 : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీశ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఉన్న ఆదర్శ, కేజీబీవీ పాఠశాలలో విద్యాబోదన, ఎస్సీ,బీసీ వసతి గృహాలను పరిశీలించారు. బీసీ వసతి గృహంలో విద్యార్థులకు పలు వస్తువులను అందజేశారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఎంపీడీవో షరీఫ్, ఆర్ఐ శ్రీకాంత్, నాయకులు నర్సింహులు, కేదారినాథ్‌పాటిల్, సిబ్బంది ఉన్నారు.

సేల్ డీడ్ డాక్యుమెంట్స్ పోయినవి

మహమ్మద్ రఫి, S/o. మహమ్మద్ మౌలాన, వయస్సు: 39 సం॥లు, వృత్తి: వ్యాపారం, R/o. H.No. 6-6-125/6/1, సోమేశ్వరవాడ, మం॥ & జిల్లా సంగారెడ్డి. ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 16808/2023, Dated 02-11-2023 మరియు 16809/2023, Dated 02-11-2023, సంగారెడ్డి కొత్తబస్టాండ్ నుండి ఫసల్‌వాదికి వెళ్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో క్రింది నెంబరులో సంప్రదించండి:

Cell: 8498883330

చౌటకూర్ : జేఎన్టీయూ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ లనుద్దేశించి మాట్లాడుతున్న సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాగమణి

సంగారెడ్డి : తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవానికి హాజరై మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రమేశ్

సదాశివపేట : మహిళా దినోత్సవం సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నిజాంపూర్ (కే) ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

ఇంటి నుంచే సమానత్వం మొదలు కావాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 7 : మహిళల సమానత్వం ఇంటి నుంచే మొదలు కావాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంట్లో మగ, ఆడ పిల్లలను సమానంగా చూడాలని, సమానంగా చదివించాలని, అప్పుడే మార్పు ఇంటి నుంచే మొదలవుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో మహిళలు రాణిస్తున్నప్పటికీ, ఇంకా వారి సంఖ్య పెరుగాలన్నారు. అమ్మాయిల చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందన్నారు. కేజీబీవీ, గురుకుల పాఠశాలలో వసతి గృహాల్లో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మజారాణి, డీఆర్డీవో జ్యోతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితాకుమారి, పశు సంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి కలెక్టరేట్ : జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

మహిళలకు గుర్తింపు..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు మంచి గుర్తింపు వచ్చింది. మహిళలకు అనేక సౌకర్యాలు కల్పించారు. కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారు.

–మీనాక్షిసాయికుమార్ మాజీ, జడ్పీటీసీ, మునిపల్లి

అందోల్ : జోగిపేట ప్రభుత్వ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని జరుపుకొంటున్న సిబ్బంది

మహిళలు ముందుకురావాలి..

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలి. అమ్మాయి చదువుకుంటే ఆ కుటుంబమంతా అభివృద్ధి చెందుతుంది. మహిళలపై అరాచకాలు ఆరికట్టేందుకు షీ టీమ్స్‌తో పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేస్తుంది.

–మీనాక్షి, చిన్నచెల్మడ, అంగన్‌వాడీ టీచర్

సంగారెడ్డి కలెక్టరేట్ :శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

సంగారెడ్డి : మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, సంఘం నాయకులు, మహిళలు

నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలి

విద్యుత్ ఎస్ఈ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందజేసిన రైతు సంఘం నాయకులు

సంగారెడ్డి, మార్చి 7 : రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని, వ్యవసాయానికి కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయరాజు డిమాండ్‌చేశారు. శుక్రవారం పట్టణంలోని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌కు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంటలు ఎండిపోవడంతో అన్నదాతలు అందోళనకు గురతున్నారన్నారు. విద్యుత్ కోతలను అరికట్టి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు కోతలతో కొండాపూర్, సంగారెడ్డి, కంది, సదాశివపేట్, పుల్కల్, చౌట్‌కూర్, హత్నురా మం డలాల్లో మోటర్లు కాలిపోయి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులపై అదనపు భారం పడటంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వస్తున్నాయన్నారు. అనేక చోట్ల విద్యుత్ తీగలు వేలాడుతూ కరెంటు మోటర్లు కాలి పోతున్నాయని, తీగలను సరి చేస్తే కరెంటు సరఫరాలో ఇబ్బందులు తొలిగి మోటర్లపై భారం తగ్గుతుందన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఎస్ఈని రైతుసంఘం నాయకులు కోరారు. రైతు సంఘం అధ్యక్షుడు రాజయ్య, నాయకులు శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, అశోక్, రామకృష్ణ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

సదాశివపేట, మార్చి 7 : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు నెలల నుంచి జీతాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీతాలు రాక పస్తులుండి పనులు చేస్తున్నారన్నారు. జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలను ఏ విధంగా పోషిస్తారని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళను చేస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, నాయకులు సంజీవులు, రాములు, శివయ్య, రాజు, ముస్తాక్, జనార్దన్‌రెడ్డి, మొగులయ్య, పోచయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

కానుకుంటలో బోరుబావిని తవ్వించిన బీఆర్ఎస్ నేత

కానుకుంటలో బోరుబావిని తవ్విస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, మార్చి7 : ప్రజల తాగునీటి కొరతను తీర్చడనికి బీఆర్ఎస్ నాయకుడు బోరుబావిని తవ్వించారు. శుక్రవారం మండలంలోని కానుకుంటలోని మల్లికార్జునస్వామి దేవస్థలం, మహంకాళి దేవస్థానం సమీపంలో వేసవిలో ప్రజలకు తాగు నీటి ఎద్దడిని తీర్చడానికి బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సొంతఖర్చులతో బోరుబావిని తవ్వించారు.ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో బోరుబావులను తవ్విస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీజడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్,మాజీ సర్పంచ్‌లు చిమ్ముల నర్సింహారెడ్డి,రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

రామచంద్రాపురం,మార్చి7: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెలలో ఉన్న లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి మొదలై సోమవారంతో ముగుస్తాయి. వెలిమెలలోని లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి 400 ఏండ్ల చరిత్ర ఉందని నిర్వాహకులు తెలిపారు.

రేపు హాకీ జట్టు ఎంపిక

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 7 : తెలంగాణ హాకీ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు ఎంపిక 9న నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ కార్యదర్శి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 99899190004, 9963631881 నెం. సంప్రదించాలన్నారు.

దుండగుడిని కఠినంగా శిక్షించాలి

ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశవర్కర్లు

జహీరాబాద్, మార్చి 7: జగిత్యాల జిల్లాలో ఆశవర్కర్‌పై లైంగికదాడికి పాల్పడమే కాకుండా హత్యకు చేసేందుకు ప్రయత్నించిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశవర్కర్లు నిరసన ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఆనంతరం దిష్టి బొమ్మను దహనం చేశారు. వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు చంటి, కృష్ణ ఆశవర్కర్ల సంఘం నాయకురాలు యశోద, శ్యామల, పూజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కాలనీ అభివృద్ధి కి రూ. 25 కోట్లతో ప్రతిపాదనలు

జహీరాబాద్, మార్చి 7 : జహీరాబాద్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎస్సీ, ఎస్టీ ఎస్‌డీఎఫ్ పథకం కింద రూ. 25 కోట్లతో ప్రతిపాదనలను పంపుతున్నట్లు సంబంధిత ఆర్ అండ్‌బీ అధికారులు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్, మొగుడంపల్లి, జహీరాబాద్, ఝరాసంగం మండలాల పరిధిలోని గ్రామాల్లోని ఎస్సీ కాలనీలో 11.2 కిలో మీటర్ల దూరం చేపట్టనున్న సీసీ రోడ్డు, మురుగు కాల్వల నిర్మాణ పనుల కోసం రూ.15.50 కోట్లు, ఎస్టీ కాలనీలో 7.56 కిలో మీటర్ల దూరం చేపట్టనున్న ఆయా పనుల కోసం రూ. 10 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నుంచి నిధులు మంజూరైన వెంటనే ఆయా మండలాల్లోని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రశాంస పత్రాలను అందజేస్తున్న కవి, రచయిత డాక్టర్ పెద్దగొల్ల నారాయణ

జహీరాబాద్, మార్చి 7 : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని పేరు తేవాలని జహీరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ పెద్ద గొల్ల నారాయణ, జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వరాజ్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో జయ భారతీ సోసైటీ అధ్వర్యంలో ట్రైన్ ధి మైండ్ ఫర్ బ్రైట్ ఫ్యూచర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించి, మొదటి విజేతకు గోల్డ్ మెడల్, రెండో విజేతకు సీల్వర్ మెడల్, ప్రశంసాపత్రాలను అందజేశారు. జయ భారతి సొసైటీ డైరెక్టర్లు బాలకృష్ణ, మహ్మద్ ఫహీం, నితీశ్‌రెడ్డి, పట్టణంలోని ఆ చార్య, వశిష్ట కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థు లు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి చేద్దాం

క్షయ బాధితులకు న్యూట్రిషన్ పదార్థాలు అందజేస్తున్న దాతలు

రామచంద్రాపురం, మార్చి 7 : క్షయ రహిత సమాజం కోసం కృషి చేద్దామని ఈఎస్ఐ సూపరింటెండెంట్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఈఎస్ఐ దవాఖానలో క్షయ బాధితులకు మిత్రులు నర్సింహులు, రమేశ్, పరమేశ్వర్, రవికుమార్, వెంకటేశ్, కరుణాకర్ కలిసి రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు స్యూట్రిషన్ పదార్థాలు, పండ్లు అందజేశారు. దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు మనోధైర్యంతో ఉండాలని, మందులు వాడితే వ్యాధి నయమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనంతలక్ష్మి, ఎన్‌టీఈపీ సూపర్‌వైజర్ దేవేందర్‌రాజ్, భవ్య, ఎన్జీవో వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ముందస్తు చర్యలు తీసుకోవాలి

జహీరాబాద్, మార్చి 7 : వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా అన్నారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని హుగ్గేల్లి గ్రామ శివారులోని ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిం అధికారులకు సూచించారు. సమావేశంలో జహీరాబాద్ డీఎల్‌పీవో అమృత, జహీరాబాద్ క్లస్టర్ ఈజీఎస్ ఏపీడీ పూజ, ఆయా మండలాల ఎంపీడీవోలు మహేందర్ రెడ్డి, సుధాకర్, మహేశ్, రాజశేఖర్, ఎంపీవోలు సౌజన్య, అంజలిదేవి, వినోద్, ఈజీఎస్ మండల ఏపీవోలు అశోక్ కుమార్, రంగారావు, పెంటయ్య పాల్గొన్నారు.

మినీస్టేడియం నిర్మాణానికి భూమి కేటాయింపు

భూమి కేటా యిస్తూ ధ్రువపత్రం అందజేస్తున్న తహసీల్దార్

హత్నూర, మార్చి 7 : మండలకేంద్రమైన హత్నూరలో మినీస్టేడియం నిర్మాణానికి భూమిని కేటాయిస్తూ స్పోర్ట్స్ అథారిటీ జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి ఖాసీం బేగ్‌కు తహసీల్దార్ ఫర్హీన్‌షేక్ ధ్రువపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామశివారులోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 116లో 4 ఎకరాల 20 గుంటల భూమిని మినీస్టేడియం నిర్మాణానికి కేటాయించామన్నారు. ప్రభుత్వం గ్రామీణక్రీడలను వెలుగులోకి తేవడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూ టీ తహసీల్దార్ దావూద్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ అభినయ్ కుమార్‌తో పా టు హత్నూర స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న సీపీఎం నాయకులు

కంది, మార్చి 7: కంది మండలం ఎర్ధనూర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్ధనూర్‌లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు నర్సింహులు, శ్రీనివాస్, శేఖర్, గ్రామస్తు లు నర్సింహులు, రత్నయ్య, శంకరయ్య, నగేశ్, రాములమ్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు ఓడీఎఫ్ విద్యార్థులు

కంది, మార్చి 7: కంది మండల పరిధిలోని ఓడీఎఫ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు జయంతి వాణి, గైడ్ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. పావని (9వ తరగతి), జాదవ్ కరణ్ (8వ తరగతి), సృష్టి (7వ తరగతి), సారిక (6వ తరగతి) ఈ అవార్డుకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అభినందించారు.

సమయానికి బస్సులు లేక విద్యార్థుల అవస్థలు

హత్నూర, మార్చి 7 : సమయానికి బస్సులు లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నట్లు పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేశారు. మండలకేంద్రమైన హత్నూర ఆర్ఐటీఐలో ఆయాకోర్సుల్లో చేరిన విద్యార్థులకు బస్సుసౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. జోగిపేట, నర్సాపూర్, సంగారెడ్డి నుంచి వచ్చే విద్యార్థులు ఉదయం సమయంలో ఆర్డినరీ బస్సుల స్థానంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపడంతో బస్‌పాస్ చెల్లక ఆర్డినరీ బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తున్నదన్నారు. ఆర్డినరీ బస్సులు నడపాలని పలుమార్లు ఆయా డిపో మేనేజర్లకు వినతిపత్రాలు అందజేసినా ఫలితంలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఉదయం సమయంలో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో ఆర్డినరీ బస్సులు నడుపాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

త్రిశక్తి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

గజ్వేల్, మార్చి 7: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో నూతనంగా నిర్మించిన త్రిశక్తి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో శుక్రవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనను సన్మానించారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా కో ఆర్డినేటర్ చేప్యాల రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.